# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

https: epaper.prabhathasamacharam.com

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 8 మే 2025 | ■ 14 పేజీలు


## 54ఏళ్ల తర్వాత సైరన్..

- 1971లో పాక్ యుద్ధ సమయంలో మాక్ డ్రిల్
- మళ్లీ ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో..
- వైమానిక దాడుల నేపథ్యంలో జాగ్రత్తలపై అవగాహన
- కళ్లకు కట్టినట్టు చూపించిన బలగాలు..




## ప్రతీకారం..

ఆపరేషన్ సిందూర్..

9 ఉగ్ర స్థావరాలు ధ్వంసం | 25 నిమిషాల్లో.. 24 క్షిపణులు | ఉగ్రమూకల ఆటకట్టు.. | నారీమణులతోనే ధీటైనా సమాధానం

6



12



## ఉపాధిలో పండ్ల తోటల సాగు



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక వృద్ధే లక్ష్యం ■ జిల్లా వ్యాప్తంగా 400 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచాలని నిర్ణయం..
■ ఇప్పటివరకు పండ్ల తోటలు పెంచేందుకు 220 ఎకరాలు గుర్తింపు ■ 12 రకాల పండ్ల తోటల సాగుకు ప్లాన్
■ రైతులకు రూపాయి ఖర్చు లేకుండా వంద శాతం సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం ■ బిందు సేద్యానికి 90శాతం సబ్సిడీ
■ ఉద్యాన శాఖ ద్వారా ఇరిగేషన్‌లోనూ సబ్సిడీ ■ తోటల సాగుకు రైతులు ముందుకు రావాలని అధికారుల సూచన

కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవనాల పెంపకం చేపట్టేలా ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 400 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి నిర్ణయించింది. జిల్లాలో 16మండలాలు ఉండగా.. మండలానికి 25ఎకరాల చొప్పున పండ్ల మొక్కలు పెంచేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఏప్రిల్ నుంచే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వానాకాలం, యాసంగి పంటలు ముగిసినందున ఎవరైనా ఆసక్తి కలిగిన చిన్న, సన్నకారు రైతులు ముందుకు వస్తే ప్రోత్సాహం అందించనున్నారు. ఉద్యానవన పంటల సాగులో భాగంగా మామిడి, బత్తాయి, నారింజ, జామ, సీతాఫలం, యాపిల్, కొబ్బరి, దానిమ్మ, మునగ, చింత వంటివి ఎంపిక చేసుకోవచ్చు.



14

### భావే మహిన

## ఆదివాసీలకు పవిత్రమైనది

■ భిన్నమైనది ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు..
■ సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించాలి
■ ఆదివాసీ దుస్తుల్లో ఆకట్టుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
■ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

ఆదివాసీలు అత్యంత భక్తి శ్రద్ధలతో భావే మహిన (మాసం)ను నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆచారమని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఉట్నూర్ మండలంలోని కల్లూరుగూడ గ్రామంలో భావే మహిన (మాసం) సందర్భంగా ఆప్టెకర్ ఆత్రం వారి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదివాసీ సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు పుస్‌మహిన (పుష్యమాసం), భావే మహిన (మాసం) చాలా పవిత్రమైనవని ఆయన అన్నారు.



## మాజీ మంత్రికి మతిభ్రమించింది

■ ఎండల వేడికి జరిగిపోయిన జోగురామన్న
■ కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు
■ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎద్దేవా -11

## కష్టపడ్డ వారికే పదవులు




■ పదవుల కోసం కాదు..పనిలో పోటీ పడాలి
■ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందన్



4

### నల్ల కరెన్సీ పేరుతో..

## రూ.7లక్షల టోకరా

■ నల్లరంగులో ఉండే రూ.500 నోట్లు ■ రసాయనంలో ముంచితే అసలు కరెన్సీలా మారుతుందని నమ్మబలికిన ముఠా
■ ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు ■ మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన పలువురి హస్తం..
■ పరారీలో మరో ఇద్దరు నిందితులు ■ రూ.2.02లక్షల నగదు, కారు, బైక్, 5సెల్ ఫోన్‌లు, నకిలీ 500 నోట్లు స్వాధీనం



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో
# నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

పీఏసీఎస్‌కు రూ. 2లక్షల జరిమానా - కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్



**కుంటాల, మే 7 (ప్రభాత సమాచారం)**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కుంటాల మండలం అందకూర్ గ్రామంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో టెంట్, తాగునీరు తదితర వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్... కొనుగోలు ప్రక్రియలో అలసత్వం కారణంగా రెండు లక్షల రూపాయల జరిమానా విధించారు. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి తరలించాలన్నారు. తేమ శాతం నిబంధనల మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. తగినన్ని గన్ని సంచులు, టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెలుపాలని కలెక్టర్ రైతులను కోరారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరచాలని సూచించారు.



### ఎస్సైలను సన్మానించిన డ్రైవర్స్, ఓనర్స్
# అసోసియేషన్ సభ్యులు

**ఇచ్చోడ, మే 7 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ, పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైలుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పురుషోత్తం, ఎస్సై పద్మాలను బుధవారం సహారా జీప్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఇరువురి అధికారులను శాలువా పూలమాలతో సన్మానించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు పూర్తి సహాయ సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా వారు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహారా గ్రూప్ డ్రైవర్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాషా డ్రైవర్లు వాహనాల డ్రైవర్లు ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ మేనేజర్ పోస్టు కోసం దరఖాస్తుల ఆహ్వానం



**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్ ఈడి సిఅసిస్టెంట్ మేనేజర్ ఈడిసి పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు జిల్లా మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం రూమ్ నెంబర్ ఎఫ్-5 కలెక్టరేట్‌లో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**ఇచ్చోడ, మే 7 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, అధికారులతో మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలో సుమారు 700 పైచిలుకు కు మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో నుంచి అధికారులు మొదటి విడతగా 40 మంది ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లను మంజూరు చేయగా కలెక్టర్ నేరుగా వచ్చి ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల స్థాయి అధికారులు పారదర్శకంగా వివాదాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను ఏ విధంగా ఎంపిక చేశారని ఈ సందర్భంగా ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా ఇల్లు రావడం జరుగుతుందని ఎవరు కూడా అధైర్యపడవద్దని తెలిపారు. ఆయన వెంట జడ్పి సీఈవో తాసిల్దారు సత్యనారాయణ, ఎంపీడీవో లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాష్, వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులున్నారు.



### న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని
# పకడ్బందీగా అమలు చేయాలి

నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలాల వారిగా నిరక్షరాస్యుల వివరాలను సేకరించి, వారందరికీ కనీస విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం బాసర మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహాయంతో నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్య నేర్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, అలాగే మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈవో, ఇతర అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. విద్యా సేవకులుగా స్వచ్ఛందంగా పనిచేసేందుకు చదువుకున్న యువత, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ముందుకు రావాలంటూ పిలుపునిచ్చారు. బడిమానేసిన వారిని గుర్తించి ఓపెన్ పాఠశాలల్లో చేర్చాల ని, చదువురాని వారికి పెద్దల విద్య ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈవో రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డిఆర్డిఓ విజయలక్ష్మి, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి తిరుపతి రావు, మెప్మా పిడి సుభాష్, విద్యా శాఖ అధికారులు పరమేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# నీలగిరి వనాలతో లాభాలు : టీజీఎఫ్డీసీ డివిజనల్ మేనేజర్ శ్రావణి



**బెల్లంపల్లి, మే 7 (ప్రభాత సమాచారం)**
నీలగిరిపై అవగాహన పెంచుకోవాలని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కాగజ్‌నగర్ డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని 'నీలగిరితో నా స్నేహం' పేరిట నెన్నెల మండలంలోని బొప్పారం శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో పెంచుతున్న నీలగిరి వనంలో బుధవారం గ్రామ స్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ శ్రావణి మాట్లాడుతూ... నీలగిరి వనాల ద్వారా కాగితం తయారీకి అవసరమయ్యే కలప లభ్యమవ్వడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదం చేస్తున్నాయన్నారు. ఒకే చోట వేలాదిగా పెంచే నీలగిరి చెట్ల ద్వారా అధిక మొత్తంలో ఆక్సిజన్ విడుదల చేస్తూ పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలుష్యాన్ని నియంత్రిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు నీలగిరి చెట్లు పెంచే దశ నుంచి కోత వరకు, ఆ తర్వాత కాగితం తయారీకి అవసరమయ్యే కలపను రవాణా చేసే వివిధ దశల్లో జరిగే పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, బెల్లంపల్లి రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ వి. సునీత, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ దుర్గం నరేష్, వాచర్లు మొండి, సత్తయ్య, రవి సిబ్బంది షాహిద్, సంజీవ్‌లు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరీ
# జయంతి ఉత్సవాలు

**లక్షెట్టిపేట, మే 7 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అయిన వాసవీమాతా జయంతి వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు వేకువ జామునే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆవోపా అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్, శ్రీనివాస్, కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఐక్యవాపర సంఘం అధ్యక్షుడు సుధాకర్ , జిల్లా ఆవోపా అధ్యక్షుడు రాజమౌళి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్, ప్రభాకర్, సుదర్శన్, రవీందర్, సత్యనారాయణ, రమాదేవి సువర్ణ, పావని, సరళ పాల్గొన్నారు.

**ఇచ్చోడ మండలంలో...**
శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని సాయి హనుమాన్ ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అమ్మవారికి దశామృత ఫలాభిషేకాలు, పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కుంకుమార్చన నిర్వహించడంతోపాటు భజనలతో ఆలయం మారుమోగింది. భక్తులకు అన్నదానం చేశారు.

**తాండూర్ మండలంలో..**
తాండూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో బుధవారం తాండూర్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వాసవీమాత జయంతి వేడుకలను ఘనంగ ఆనిర్వహించారు. మహి ళలు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వినాయకరావు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 107ఏ కార్పోరేట్ వైస్ చైర్మన్ సంతోష్‌కుమార్,ఆలయ కమిటీ అధ్యక్షుడు బోనగిరి చంద్రశే ఖర్, అధ్యక్షుడు మదుసూదన్‌రావు, అక్షయ, సంతోష్, సత్యనారా య ణ, రమేష్, హేమలత, సువర్ణ, విజయ, సునీత, ఇందిరమ్మ, విజ యలక్ష్మీ, మాధవి పాల్గొన్నారు.

**జన్నారం మండలంలో...**
మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మీ సహిత నాగదే వత దేవాలయంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత జ యంతి వేడుకలను బుధవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. వేద పండితులు గణేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదా లను అందజేశారు.మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచు జక్కు భూమేష్, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా
# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్
### పొంచి ఉన్న ప్రమాదం - పట్టించుకోని అధికారులు

**లక్షెట్టిపేట, మే 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తిమ్మాపూర్ గ్రామం నుండి రంగపేట వెళ్లే రహదారి పక్కన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాకరంగా ఉన్నది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు ఎలాంటి కంచె లేకపోవడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నిత్యం అటుగా వ్యవసాయ పనుల కోసం రైతులు పశువులు వెల్తుంటాయి. ట్రాన్స్ ఫార్మర్ చుట్టు కంచే వేయాలని నిభంధనలు ఉన్నప్పటికి సంభంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. పలు ప్రదేశాలలో విద్యుత్‌షాక్‌తో ప్రమాదాలు జరుతున్నప్పటికీ అధికారులకు కనువిప్పు కావడం లేదు. కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. సంభంధిత అధికారులు పట్టించుకుని ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు కంచే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



## నీల్గాయిని కాపాడిన కాలనీవాసులు

**ఖానాపూర్, మే 7 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్‌లోని విద్యానగర్ అరాఫత్ కాలనీలోకి అడవి నుంచి తప్పిపోయి జనావాసాల్లోకి నీల్గాయిని కాలనీవాసులు కాపాడి అటవీ అధికారులకు అప్పగించారు. బుధవారం ఉదయం సమీపంలో ఉన్న అడవి నుంచి తప్పిపోయి వచ్చిన నీల్గాయిని కుక్కలు తరుముతుండగా కాలనీవాసులు కుక్కల భారీ నుంచి దానిని కాపాడారు. స్థానికులు షేక్ మాజీద్, షౌకత్ పాషాలు అటవీ అధికారులకు సమాచారం ఇవ్వగా అధికారులు వచ్చి నీల్గాయిని తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు కాలనీ యువకులను అభినందించారు.



## గ్రామ సభల్లోనే ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలి

**బెల్లంపల్లి, మే 7 (ప్రభాత సమాచారం)**
గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి ఎంపీడీవో మహేందర్, ఆర్డీవో హరికృష్ణ వినతిపత్రం అందజేశారు. బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీలలో గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సెలెక్ట్ చేయవలసి ఉండగా ఆయా గ్రామాలలో కొందరు నాయకులు తమ ఇష్టారాజ్యంగా తమ అనుచరులకు అర్హత లేని వారికి పక్కా ఇండ్లు ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేపిస్తున్నారని ఆరోపించారు. బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీలలోని ఆయా కార్యాలయాల్లో నోటీసు బోర్డుపై మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అంటించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఎంపికలో పారదర్శకత, నిబంధనలు లోపించాయని అధికారులకు వినతిపత్రం ఇచ్చిన వారిలో భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మంచిర్యాల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మేకల రాజేశం, బెల్లంపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి గోమాస గంగారం ఉన్నారు.





## యుద్ధ ప్రాతిపదికన
# ధాన్యం సేకరణ
### మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతిలాల్

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 219 కేంద్రాలు ద్వారా 6 వేల 322 మంది రైతుల వద్ద నుండి 50 వేల 707 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 32 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 355 లారీల ద్వారా 3 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 58 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 3 కోట్ల రూపాయల నుండి 5 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# సంస్కృతిని భావితరాలకు అందించాలి

- 'గుస్సాడీ' కనకరాజును ఆదర్శంగా తీసుకోవాలి
- గుస్సాడి కార్యశాల ముగింపు ఉత్సవాల్లో

### ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్

**గుడిహత్నూర్, మే 7 (ప్రభాత సమాచారం)**
గుడిహత్నూరు మండలం శంభుగూడలో ఏర్పా టు చేసిన తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ , ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం సంయుక్తంగా ఆదివాసీ కళల పరిరక్షణలో భాగంగా గుస్సాడీ కార్యశాల ము గింపు ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకునేలా కళాకారులు ప్రదర్శించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలు విద్యార్థులను, వివిధ రంగాల కళాకారులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ... తమ సంప్రదాయాలను తమ వరకే పరిమితం కాకుండా భావితరాలకు అందించాలని, వారు సైతం కళ రంగం లో రాణించాలని అన్నారు. గుస్సాడీ నృత్యానికి వన్నె తెచ్చిన కనకరాజు పద్మశ్రీ అవార్డు అందుకున్నారని, ఆయన బాటలో యువత నడవాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమ్మర్ క్యాంపులో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంరం నాగరావ్ పటేల్, కాత్లె భీమ్రావు, మహజాన్ కాత్లె భరత్, మేడి గంగారం పటేల్, శంభు, మాజీ సర్పంచ్ మర్సకొల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్

**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ మహేష్ బుధవారం నిజాయితీని చాటుకున్నారు. నిర్మల్ డిపోలో విధులు నిర్వహిస్తున్న మహేష్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బస్సులో వెళుతుండగా భూమేష్ అనే ప్రయాణికుడు తన బ్యాగును బస్సులోనే మరిచి వెళ్లిపోయాడు. ఆ బ్యాగును గమనించగా రూ.21వేల నగదు, సెల్‌ఫోన్ ఉండడంతో అతని చిరునామా ద్వారా సమాచారం అందించి సీఐ ఆధ్వర్యంలో అతనికి అప్ప గించారు. నిజాయితీనిచాటుకున్న డ్రైవర్‌ను సిబ్బంది అభినందించారు.

## సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఎంఎస్ఎం కింద తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలోని జిల్లా పరిశ్రమల కేంద్రాలలో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని, తద్వారా మార్కెట్ యాక్సిస్, క్రెడిట్ లభ్యత, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన వ్యక్తుల నుండి ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను ప్రతి జిల్లాకు నియమించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మేనేజ్మెంట్/కామర్స్, ఇంజనీరింగ్ నేపథ్యంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రాధాన్యత ఉంటుందని, అర్హత, ఆసక్తి గలవారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్‌లైన్‌లో www.nimsme.gov.in వెబ్‌సైట్‌లో, జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎస్ -25లో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవం

**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించుకు న్నా రు. వీరబ్రహ్మేంద్ర స్వామి సమాధి అయిన సందర్భంగా యజ్ఞం నిర్వహించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోటగిరి శ్రీధర్ నాయకులు పాల్గొన్నారు.





# నల్ల కరెన్సీ పేరుతో రూ.7లక్షల టోకరా

**- నల్లరంగులో ఉండే రూ.500నోట్లు - రసాయనంలో ముంచితే అసలు కరెన్సీలా మారుతుందని నమ్మబలికిన ముఠా - ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు**

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
నల్లరంగులో ఉండే రూ.500 నోటు కాగితాలు రసాయనంలో ముంచితే అసలు కరెన్సీలా మారుతుందని నమ్మబలికి ఓ వ్యక్తిని మోసం చేసిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు నిందితులను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం చెగ్యాంకు చెందిన రామిల్ల విజయ సాగర్‌ను మిత్రుడు బీర్పూర్ మండలం తుంగూరుకు చెందిన కంది నరేష్‌తో పాటు పొలాజి శ్రీనివాస్, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం చెన్నూర్‌కు చెందిన ఎంబడి మల్లేశ్, బుట్టాపూర్‌కు చెందిన మగ్గిడి కిషన్, కడెం మండలం నర్సింగాపూర్‌కు చెందిన అల్లాపు రాజులు నల్ల రంగులో ఉండే కాగితాలను రసాయనంలో ముంచితే రూ.500 నోట్లుగా మారతాయని నమ్మబలికారు. గత ఫిబ్రవరి 17న మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందవల్లిలో కిషన్ తన వద్ద ఉన్న నలుపురంగు నోట్లను రసాయనంలో ముంచి అసలైన నోట్లుగా మార్చి చూపించారు. వీటిని రూ.లక్షకు రూ.5 లక్షలు.. రూ.లక్షలు ఇస్తే రూ. ల్లక్షలు ఇస్తామని విజయసాగర్‌కు చెప్పారు. విజయసాగర్ మార్చి 4న చెగ్యాంలో రూ.1 లక్షలను ఎంబడి మల్లేశ్‌కు ఇచ్చాడు. బదులుగా ఇవ్వాల్సిన బ్లాక్ కరెన్సీని కోటిలింగాల వద్ద ఇస్తామని చెప్పి.. అక్కడ బాధితుడికి బొమ్మ కరెన్సీ నోట్ల కట్టలను చూపించారు. అదే సమయంలో కడెం మండలం కల్లెడకు చెందిన ఎంబడి రాజశేఖర్, జన్నారం మండలానికి చెందిన కార్తీక్‌లు ద్విచక్రవాహనంపై వచ్చి పోలీసులమని బెదిరించారు. ఈక్రమంలో వారంతా కారు, ద్విచక్ర వాహనాలపై నగదుతో ఉడాయించారు. బాధితుడు ఫోన్ చేసి డబ్బులు అడిగితే చంపుతామని బెదిరించారు. ఈ నెల2న విజయ్‌సాగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం స్తంభంపల్లి శివారులోని హరిత హోటల్ వద్ద నిందితులు శ్రీనివాస్, రాజు, మల్లేశ్, రాజశేఖర్, నరేష్‌లను పట్టుకున్నారు. కిషన్, బియ్యాల నవీన్, కార్తిక్ పరారీలో ఉన్నారు. రూ.2.04 లక్షల నగదు, కారు, బైక్, 5 సెల్‌ఫోన్‌లు, 6నల్ల నోట్లు, బొమ్మ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్ బీర్‌పూర్, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లలో.. రాజు, ఎంబడి మల్లేశ్‌పై దస్తూరాబాద్, కడెంలలో, రాజశేఖర్‌పై మంగపేటలో కేసు ఉన్నట్లు వివరించారు. సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సైలు ఉమాసాగర్‌ని డీఎస్పీ అభినందించారు.

## క్రీడా కిట్లు పంపిణీ



**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖాధికారి కీర్తి రాజ్ వీరు తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సందర్భంగా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్, ఫుట్బాల్, వాలీబాల్, కరాటే శిక్షకులు వనిత, పున్నం చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పరిజ్ఞానంతో సాగు చేయాలి

**గుడిహత్నూర్, మే 7 (ప్రభాత సమాచారం)**
గుడిహత్నూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో బుధవారం రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో పంటలు పండించాలని యూరియా, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని వారు తెలిపారు. పొలాల్లో ఒకే పంట కాకుండా అంతర్ పంటలు వేసుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ వ్యవసాయ శాస్త్రవేత్తలు. తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని కోర్టు కార్యాలయంలో బుధవారం సాయంత్రం నూతన జిల్లా న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఎస్. శ్రీవాణి ని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను జడ్జి సాదరంగా ఆహ్వానించారు. పూల మొక్కను అందించి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**మందమర్రి, మే 7 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్నారం, వెంకటాపూర్, లేమూరు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు సంజీవరావు, వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని బుధవారం వారు పరిశీలించారు. అకాల వర్షానికి రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం పూర్తిగా తడిచి పోయిందని, కొన్ని కొనుగోలు కేంద్రాలలో వడ్లు బస్తాలలో నింపి కాంట చేసిన సంచులు వర్శానికి తడిసి పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని మైచర్ పేరిట రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని లేకుంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు పెంచాల రంజిత్, నాయకులు ధరవేణి రవి, కర్ర రాజయ్య, దుర్గం మల్లేష్, గంజి రాజేష్, మనుబోతుల రమేష్, సిద్ధన లచ్చయ్య, సురిమిల్ల రామకృష్ణ, సలేంద్ర శ్రీనివాస్ జుమ్మిడి దిలీప్, సుద్దుల సత్తయ్యలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చెన్నూర్, మే 7 (ప్రభాత సమాచారం)**
అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వపరంగా ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు తమ ఇండ్లను నిబంధనల ప్రకారం 600 చదరపు గజాలలోపు నిర్మించుకోవాలన్నారు. అర్హత గల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా రూపొందించాలని, జాబితా తయారీలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. జాబితాలో అర్హుల పేర్లు మాత్రమే ఉండాలని, అనర్హుల వివరాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 4 క్వింటాళ్ళ నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు



**బెజ్జూర్, మే 7 (ప్రభాత సమాచారం)**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పెంచికల్‌పేట్ మండలంలో నకిలీ పత్తి విత్తనాలు సరఫరా అవుతున్నాయన్న పక్కా సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో 4క్వింటల్ళ ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టు కున్నట్లు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... పెంచికల్పేట్ మండల శివారులో నకిలీ బీటీ పత్తి విత్తనాలు వివిధ జిల్లాల నుండి తెచ్చి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్న నమ్మ దగిన సమాచారం మేరకు, పెంచికల్పేట్ శివారులోని బ్రిడ్జ్ వద్ద దాడులు చేసి, రెండు వాహానాలలో నలుగురు వ్యక్తులు నకిలి పత్తి విత్తనాలు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఉషా సుబ్బారావు, కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన పలమరి సురేష్, భీమినీ మండలం దుబ్బగూడెం కు చెందిన రాచకొండ నగేష్, మంచిర్యాల జిల్లా సోమ గూడెంకు చెందిన ఇనుముల రవి వద్ద నాలుగు క్వింటాళ్లు నకిలీ బిటి విత్తనాలు పట్టుకొనిలపై కేసు నమోదు చేసినట్లు సీఐ రానా ప్రతాప్ తెలిపారు. వీటి విలువ రూ. 12 లక్షలు ఉంటుందని తెలిపారు. రెండు వాహానాలు బ్రీజా కారు ,ఎర్టిగా వాహనం సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో ఉపయోగించినట్లు తెలిపారు. అమాయక రైతులను మోసం చేసి వారిని జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వారి కటినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐ వెంట, ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్లు మధు, పి రమేష్ మహమూద్, హోంగార్డ్ శేఖర్ స్పెషల్ పార్టీ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



## 10 నుంచి పట్టణంలో వాలీబాల్ టోర్నమెంట్

**రామకృష్ణాపూర్, మే 7 (ప్రభాత సమాచారం)**
కోల్ బెల్ట్ ఏరియా రామకృష్ణాపూర్ స్థానిక ఠాగూర్ క్రీడా మైదానంలో ఈ నెల 10 నుండి 11 తేదీ వరకు ఆర్.ఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. టోర్నమెంట్‌కు సంబంధించిన బుధవారం గోడ పత్రికలను పట్టణ ఎస్సై రాజశేఖర్, పుర కమిషనర్ రాజు లు ఆవిష్కరించారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు గాండ్ల సమ్మయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, క్రీడా మైదానం ఏరియా కోఆర్డినేటర్ శివ కృష్ణ, వసుధ ఆసుపత్రి డైరెక్టర్ ప్రశాంత్, ఆర్గనైజర్లు బెల్లం శ్రీనివాస్, కుమారస్వామి, దుబ్బా శ్రీనివాస్, రాజేశం, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇత్తడి బొమ్మల తయారీ కళాకారులకు ఉపాధి కల్పిస్తాం

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా



**ఉట్నూర్, మే 7 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇత్తడి బొమ్మల తయారీ కళాకారులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా అన్నారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో వారికి ఇత్తడి బొమ్మలను తుది మెరుగులు దిద్దేందుకు కావలసిన యంత్రాలను, టూల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం పిఓ మాట్లాడుతూ కళాకారులు తయారు చేసే ఇత్తడి బొమ్మలను మార్కెటింగ్ చేసేందుకు పిక్కీ ఫ్లో సంస్థతో ఒప్పందం కుదిరిందన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేయాలి



**చెన్నూర్, మే 7 (ప్రభాత సమాచారం)**
విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్ కోరారు. బుధ వా రం పట్టణంలోని ఎంఆర్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ భద్రత వా రోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెగిపోయిన విద్యు త్ తీగలను, వర్షాల కారణంగా విరిగి పడి ఉన్న విద్యుత్ స్తంభాలను ము ట్టుకోవడం వల్ల విద్యుత్‌ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రైవేటు వ్య క్తులు కానీ, వినియోగదారులు కానీ డిస్ట్రి బ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఫీజులు మార్చడం చేయరాదన్నారు. ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్నా అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ ఎంఎం కైసర్, ఏడీఏ బాలకృష్ణ, చెన్నూరు ఏఈ శ్రీనివాస్, కొమ్మెర ఏఈ శ్రీనివాస్, కోటపల్లి ఏఈ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే...

**ఆసిఫాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులను ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్‌తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మారుమూల మండలాల నుండి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదివి అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. 10వ తరగతి ఫలితాలలో జైనూర్ మండలం రాసి మెట్ట ఆశ్రమ పాఠశాల విద్యార్థిని సెడ్మకి అపర్ణ 547 మార్కులు, మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఆత్రం కాసుబాయి 534 మార్కులు, రాసి మెట్ట ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఆత్రం నిర్మల 534 మార్కులు, కెరమెరి మండలం హట్టి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థి వైద్యనాథ్ 519 మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఏకాగ్రతతో కృషిచేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, ఏ సి ఎం ఓ ఉద్ధవ్, జిసిడిఓ శకుంతల, క్రీడల అధికారి మీనారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ




**జన్నారం, మే 7 (ప్రభాత సమాచారం)**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని, సిఐటియు జన్నారం మండల కన్వీనర్ అంబటి లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడులను రద్దు చేయాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికులందరికీ కనీస పెన్షన్ నెలకు 9 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న హమాలీలకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి,పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని,ఇండ్లు లేని పేద హమాలీలు అందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి,, కేంద్రం రూ. 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు ఆర్థిక సహాయం అందించి అమాలి కాలనీలు నిర్మించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయరాదని, గోదాముల వద్ద మంచినీరు, విశ్రాంతి గదులు,సైకిల్ షెడ్లు, మరుగుదొడ్లు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని, 2025 మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని లక్ష్మణ్ మండల సీఐటీయూ కన్వీనర్, సీనియర్ నాయకులు కూకట్ కారు బుచ్చయ్య కోరారు.

## భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**పెంచికల్‌పేట్, మే 7 (ప్రభాత సమాచారం)**
భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. మండలంలోని దరోగపల్లి, చేడ్వాయి గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను బుధవారం కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికై న పెంచికల్పేట్ మండలంలో ఈ నెల 20 వరకు మూడు ప్రత్యేక బృందాలతో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఎల్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యాన్ని ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తహసీల్దార్లు వెంకటేశ్వర్రావు, కవిత, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.







# OPERATION SINDOOR



# ప్రతీకారం..

## ఉగ్రమూకల ఆటకట్టు..

(ప్రభాత సమాచారం)

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్‌ను భయపెట్టింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తోపాటు పాకిస్తాన్ ప్రధాన భూభాగంలోని ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేసి భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. పాక్ అప్రమత్తం అయ్యేలోపు మన సైన్యం పని పూర్తి చేసుకొని వెనక్కి వచ్చేసింది. పాక్‌లోని 9 ప్రాంతాల్లో భారత్ చేపట్టిన ఈ దాడిలో పెద్ద ఎత్తున ఉగ్రవాదులు, వారి సంబంధీకులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్ విషయంలో భారత్ ఎంతో పకడ్బందీగా, వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఆపరేషన్ సిందూర్ అని పేరు పెట్టడం మొదలు.. మీడియాకు బ్రీఫింగ్ ఇవ్వడం వరకూ.. పాకిస్థాన్‌కు, ఉగ్రమూకలకు భారత్ బలమైన సందేశాలను పంపించింది.

### అర్ధరాత్రి దాడి..

మంగళవారం రోజు అర్ధరాత్రి ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు చేయగా.. 80 మంది వరకు ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే కేంద్ర ప్రభుత్వం గగన తలంలో కొన్ని ఆంక్షలు విధించింది. ఫలితంగా 200లకు పైగా విమానాలు రద్దు అయ్యాయి. మొత్తంగా 18 విమానాశ్రయాలు తాత్కాలికంగా మూసివేశారు. ఇలాంటి సమయంలోనే ప్రముఖ విమానయాన సంస్థలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. తమ సర్వీసులను మే 10వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి.

### దేశమంతా అలర్ట్..

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం విరుచుకుపడిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా బలగాలు, పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్తగా దేశంలోని పలు ముఖ్య నగరాల్లో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. పంజాబ్, రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. పోలీసులు, రక్షణ శాఖ వర్గాలతో సమన్వయం చేసుకొని ముందుకుసాగాలని ప్రజలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని యూపీ డీజీపీ సూచించారు.

### ఎమర్జెన్సీ మీటింగ్

అటు 'ఆపరేషన్ సిందూర్ ' నేపథ్యంలో పాక్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అత్యవసరంగా సమావేశమయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన భేటీలో జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్ సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు పాల్గొన్నారు. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.

### 25 నిమిషాల్లో 24 క్షిపణులు..

పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్- 25 నిమిషాల్లో 24 క్షిపణులతో దాడులు చేసి ఉగ్రవాద మూకల ఆటకట్టించింది. చెప్పినట్టే చేసి టెర్రరిస్టులకే టెర్రర్ అంటే ఏంటో చూపించింది. బుధవారం తెల్లవారు జామున 1:05 గంటల నుంచి 1:30 గంటల వరకు 25 నిమిషాల పాటు ఆపరేషన్ జరగ్గా, 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడానికి 24 క్షిపణులను భారత్ ప్రయోగించింది. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సంయుక్తంగా పరస్పర సమన్వయంతో నిర్వహించాయి.

### డ్రోన్‌ల పర్యవేక్షణలో దాడి

ఉగ్ర స్థావరాలపై ఎటాక్ కోసం భూమి నుంచి, గాలి నుంచి ప్రయోగించే క్షిపణులతో పాటు లేజర్ నిర్దేశిత క్షిపణులు, ఉపగ్రహ గైడెడ్ గ్లైడ్ బాంబులను భారత్ ఉపయోగించింది. నిఘా డ్రోన్‌ల రియల్ టైమ్ పర్యవేక్షణలో అతి తక్కువ ప్రాణనష్టంతో ఉగ్రవాద స్థావరాలను కచ్చితత్వంతో భారత్ ధ్వంసం చేసింది.




### దాడులు ఎలా జరిగాయంటే..?

- కచ్చితమైన సమాచారం ఆధారంగా ఉగ్రవాద శిబిరాలకు సంబంధించిన లక్ష్యాలను భారత నిఘా సంస్థలు సైన్యానికి అందించాయి.
- భారత బలగాలు జైషే మహమ్మద్, లష్కరే తోయిబా అగ్ర నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ ప్రాంతాలను సెలెక్ట్ చేసుకున్నాయి. ఈ ఉగ్ర సంస్థల చీఫ్‌లు భారత్‌లో ఉగ్రకుట్రలకు కీలక పాత్ర పోషిస్తున్నారు.
- ఈ ఆపరేషన్ సిందూర్‌ను భారత ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించాయి. ఆయుధాలు, దళాల సమీకరణలో కూడా త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయి.
- ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రత్యేకమైన కచ్చితత్వంతో కూడిన మందుగుండు సామగ్రిని ఉపయోగించారు.
- భారత బలగాలు విజయవంతంగా ఛేదించిన 9 లక్ష్యాల్లో 4 పాకిస్తాన్ భూభాగంలో ఉండగా.. మరో 5 పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్నాయి.
- పాకిస్తాన్‌లోని లక్ష్యాల్లో బహావల్‌పూర్, మురిద్కే, సియాల్‌కోట్ ఉన్నాయి.

### దాడులు చేసింది ఈ ప్రాంతాల్లోనే..

- బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుభాన్ ఉగ్రస్థావరం
- మురిద్కేలోని మర్కాజ్ తొయిబా ఉగ్రస్థావరం
- తెహ్రా కలాన్‌లోని సర్జల్ ఉగ్ర స్థావరం
- సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా ఉగ్రస్థావరం
- బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్రస్థావరం
- కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం
- కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్ ఉగ్రస్థావరం
- ముజఫరాబాద్‌లోని షవాయ్ నల్లాహ ఉగ్రస్థావరం
- ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్రస్థావరం







## నారీమణులతో ధీటైన సమాధానం..



ఉగ్రస్థావరాలపై దాడికి సంబంధించిన వివరాలను బుధవారం ఉదయం ఇండియన్ ఆర్మీ ప్రెస్ కాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించింది. ముగ్గురు అధికారులు ఈ మీడియా సమావేశంలో పాల్గొనగా.. అందులో ఇద్దరు మహిళలు ఉండటం గమనార్హం. పహల్గామ్‌లో పురుషులను మాత్రమే టార్గెట్ చేసిన ఉగ్రవాదులు.. కర్ణాటకకు చెందిన మంజునాథ్ అనే వ్యక్తిని హతమార్చారు. అతడి భార్య పల్లవి చూస్తుండగానే ఈ దారుణానికి ఒడిగట్టారు. నా భర్తను చంపేశారు.. నన్ను కూడా చంపేయమని ఆమె ఉగ్రవాదిని అడగ్గా.. 'మిమ్మల్ని చంపబోం.. వెళ్లి మీ ప్రధాని మోదీకి చెప్పుకోండి' అని ఉగ్రవాదులు బదులిచ్చారు. భర్తను కోల్పోయి, నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళను ఉద్దేశించి టెర్రరిస్టులు చేసిన ఈ వ్యాఖ్యలకు ప్రధాని మోడీ.. భారత వీర నారీమణులతోనే సమాధానం ఇచ్చారు. కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్.. ఆర్మీ తరపున మీడియాతో మాట్లాడారు. తద్వారా.. ఏ మహిళ ద్వారానైతే ఉగ్రవాదులు తమ పైశాచికత్వం ఎలా ఉంటుందో మోదీకి తెలియజేస్తే.. అదే మహిళల ద్వారా మోడీ తన సత్తా ఏంటో టెర్రరిస్టులకు తెలిసి వచ్చేలా చేశారు.





# ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు

### వివరాలు వెల్లడించిన మంచిర్యాల డీసీపీ భాస్కర్



**జన్నారం, మే 7 (ప్రభాత సమాచారం)** జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలని బైక్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు డీసీపీ ఎగ్గిడి భాస్కర్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన కంచర్ల నరేశ్ మార్చి 5న మంచిర్యాల జిల్లా జ న్నారం మండల కేంద్రంలోని ఉడిపి హెూటల్ ఎదు ట తన ఫ్యాషన్ ప్రో బైక్ను ఉంచి లోనికి వెళ్లాడు. బయటకు వచ్చి చూసే సరికి బైక్ కనిపించకపోవడంతో 8న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బుధవారం ఎస్సై రాజవర్ధన్ వాహనాలు తనిఖీ చేస్తుండగా దస్తురాబాద్ మండలం మల్లాపూర్కు చెందిన బత్తుల పరమేశ్, రెంకల నరేశ్ బైక్లపై అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని విచారించగా చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. జన్నారం మండలం మురిమడుగుకు చెందిన సంపంగి రమేశ్, కలమడుగుకు చెందిన లావుడ్యా హరికృష్ణ, దస్తురాబాద్ మండలం మల్లాపూర్కు చెందిన కొట్టె బానేశ్లతో కలిసి ముఠాగా ఏర్పడి మంచిర్యాల, జగిత్యాల, బెల్లంపల్లి, జన్నారం ప్రాంతాల్లో 12బైక్లను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. వారి వద్దనుంచి ఫ్యాషన్ బైక్లు 5, హోండాషైన్ బైక్లు-2, స్పెండర్ ప్లస్ బైక్లు-2, ఫ్యాషన్ ప్లస్, హెచ్ఎఫ్ డీలక్స్, టీవీఎస్ స్టార్ స్పోర్ట్స్ బైక్లు ఒక్కొక్కటి స్వాధీనం చేసుకున్నారు. బత్తుల పరమేశ్, రెంకల నరేశ్, లావుడ్యా హరికృష్ణను అరెస్ట్ చేయగా కొట్టె బానేశ్ పరారీలో ఉన్నాడు. రమేశ్ వేరే కేసులో జైలులో ఉన్నట్లు డీసీపీ తెలిపారు. సమావేశంలో ఏసీపీ ప్రకాశ్, లక్సెట్టిపేట సీఐ నరేందర్, ఎస్సై రాజవర్ధన్ పాల్గొన్నారు.



# కత్తులతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ముగ్గురి అరెస్ట్

**ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)** కత్తులతో సోషల్ మీడియాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసెలా పోస్టులు పెట్టిన ముగ్గురుపై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి బుధవారం ఆయన క్యాంపు కార్యాలయం నుంచి తెలియ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలోని తాటి గూడ కు చెందిన రాహుల్ జందాడే, క్రాంతి నగర్ కు చెందిన సయ్యద్ రిజ్వాన్, మహాలక్ష్మి వాడ చెందిన తైవార్ఖాన్లు సోషల్ మీడియాలో కత్తులను పట్టుకొని ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా వీడియోలను బుధవారం పోస్ట్ చేశారని తెలిపారు. దీంతో వీరిపై క్రైమ్ నెంబర్ 216/25 తో అండర్ సెక్షన్ 25(1) ఆర్మ్స్ యాక్ట్ లో 351 (3) బిఎన్ఎస్, 67 ఐటి యాక్ట్ తో కేసును నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, యువత కత్తులతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన,రోడ్లపై పుట్టినరోజు కార్యక్రమాలను నిర్వహించిన, అనధికారికంగా ఎలాంటి కార్యక్రమాలను కత్తులతో నిర్వహించినా వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్లపై, పబ్లిక్ స్థలాలలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

### రూ.60 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చిన ఆసిఫాబాద్ ప్రధాన న్యాయమూర్తి

**తాండూర్, మే 7 (ప్రభాత సమాచారం)** మైనర్ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి ఆమెను శారీరకంగా వాడుకున్న కేసులో నిందితుడికి ఫోక్సో కేసు కింద 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.60 వేలు జరిమానా విధిస్తూ బుధవారం ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ తీర్పు ఇచ్చినట్లు రెబ్బెన సిఐ బుద్దె స్వామి, ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం....

రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న 17 ఏళ్ల మైనర్ యువతిని అదే గ్రామనికి చెందిన చూనార్కర్ మహేందర్ (30) వివాహితుడు ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పాడు. నీకు పెళ్లయిందని, ప్రేమ పేరుతో వేధించకని యువతి సూచించిన వినకుండ వెంట పడ్డాడు. అదే క్రమంలో యువతి ఇంటికి అతని రాకపోకలు సాగాయి. అమ్మాయిని మహేందర్ రూ.5 వేలు, ఒక బంగారు ఉంగారం అడిగి, కొద్దీ రోజుల్లోనే ఇస్తానని చెప్పడంతో ఇవ్వగా తిరిగి ఇవ్వలేదు. మహేందర్ తనతో పలుమార్లు శారీరకంగా కలిశాడాని తన తల్లికి తెలిపింది. మైనర్ అయినా తన కూతురికి మాయమాటలు చెప్పి, శారీరకంగా వాడుకున్నందున బాధితురాలి తల్లి రెబ్బెన పోలీస్ స్టేషన్లో 15.08.2019న ఫిర్యాదు చేసింది. అప్పటి రెబ్బెన ఎస్.ఐ డి.రమేష్ (మొదటి ఐ.ఓ) కేసు నమోదు చేసి, (ఆసిఫాబాద్ డి.ఎస్.పి, రెండవ ఐ.ఓ ఏ.సత్యనారాయణ) దర్యాప్తు చేసి కోర్టులో నిందితుడిని హాజరు పరిచారు. పి.పీ.జగన్మోహన్ రావు, సీ.డీ.ఓ అండ్ లైజనింగ్ ఆఫీసర్ రాంసింగ్, ఏఎస్ఐ సాక్షులను హాజరు పరచగా జడ్జి సాక్షులను విచారించగా, నేరం రుజువు కావడంతో నిందితుడు చూనార్కర్ మహేందర్కు జైలు శిక్ష జరిమాన విధిస్తూ తీర్పునిచ్చినట్లు వారు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, రెబ్బెన సిఐ బుద్దె స్వామి, రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్, సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు అభినందించారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ శిక్ష

**ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా లోని జైనథ్ మండలంలో వై ఆర్ కే కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద జనవరి 4,2022 జరిగిన హత్య కేసులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ముద్దాయిలు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, ఇద్దరికి చెరో 4000 రూ . ల చొప్పున జరిమానా విధిస్తు బుధవారం తీర్పు వెలువరించినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. జైనథ్ మండలంలో జనవరి 4,2022న బంగారి గూడకు చెందిన ఏ-1 షేక్ అస్లాం, ఏ-2 కోకాటి విజయ్లు వీరిద్దరూ కలిసి తమ మిత్రుడైన న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆదిలాబాద్ కు చెందిన ఇందూర్ గజానంద్ను నమ్మించి తనకున్న హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ ఎలాగైనా దొంగతనం చేయాలని కుట్రతో ఆదిలాబాద్ నుండి పథకం ప్రకారం జైనత్ వైపు చాందా మీదుగా తీసుకు వెళ్లారని తెలిపారు. డబ్బులు కావాలనే ఉద్దేశంతో ఇందూర్ గజానంద్ ను కత్తితో గొంతు కోసి జైనథ్ శివారులోని వై ఆర్ కే కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద పడేసి మృతుడి మోటార్ సైకిల్ దొంగతనం చేసి పారిపోయారని తెలియజేశారు. అదే రోజు విషయం తెలుసుకున్న ఎస్సై కే జగదీష్ గౌడ్ స్థానిక సర్పంచ్ నుండి దరఖాస్తు తీసుకుని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని తెలిపారు.అప్పటి ఎస్సై పెర్సెస్, సీఐకే మల్లేష్ సహకరించగా కే నరేష్ కుమార్ సిఐ నిందితులను విచారించి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారన్నారు.స్థానిక జిల్లా కోర్టు లో కోర్టు డ్యూటీ అధికారి జమీర్ 25 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రభుత్వ న్యాయవాది పిపి మేకల మధుకర్, రహీంలు సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు ఇద్దరు నిందితులకు యావజ్జీవ శిక్ష, జరిమానా వేధించడం జరిగిందని తెలిపారు. కేసులో సాక్షులను విచారించి,నేరం రుజువు చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను అభినందించారు.



# దేశీదారు స్వాధీనం

**ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)** మహారాష్ట్ర నుంచి అక్రమంగా దేశీదారును తరలిస్తూ అర్లి గ్రామ శివారులో పట్టుబడిన మందపల్లి గ్రామానికి చెందిన మెస్రం కొండు అను వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆదిలాబాద్ సిఐ రేండ్ల విజేందర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లాలో అక్రమ దేశదారుపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని ఈ క్రమంలోని ముందస్తు సమాచారం మేరకు ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని అర్లి గ్రామ శివారులో అక్రమంగా దేశీదారు తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి ఆయన వద్ద నుంచి సుమారు పదివేల రూపాయల విలువ చేసే 280 అనుమతి లేని దేశదార మద్యం సీసాలను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు వివరించారు.అక్రమంగా మహారాష్ట్ర నుంచి అనుమతి లేని దేశదారును జిల్లాకు తరలించి విక్రయించినట్లయితే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిబ్బంది తానాజీ, నానంగ్ సింగ్, వెంకటగిరి, శ్రీధర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. గంగన్న, సునీల్ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా తిర్పెల్లి కాలనీలోని హిందీహైస్కూల్ ఎదురుగా పాత జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఎదురుగా వస్తున్న మ్యాక్స్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది.ప్రమాదంలో గంగన్న అక్కడికక్కడే మృతి చెందగా, సునీల్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 సిబ్బంది గాయపడ్డ వ్యక్తి ని రిమ్స్ కు తరలించారు. ఈ మేరకు పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృత్యుదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బ్లేడుతో దాడి.. వ్యక్తికి గాయాలు

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)** మద్యం మత్తులో జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన కాంద్రకొండ రామాంజనేయులుపై కోట గోపి తన వద్ద ఉన్న బ్లేడుతో దాడి చేసి గాయపరిచినట్లు సీఐ ప్రమోదరావు బుధవారం తెలిపారు. రామాంజనేయులును ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు సీఐ తెలిపారు.

# దేవాలయాల్లో చోరికి పాల్పడ్డ దొంగల అరెస్ట్

**కాగజ్నగర్, మే 7 (ప్రభాత సమాచారం)** కాగజ్నగర్ పరిధిలోని మూడు దేవాలయాల్లో జరిగిన దొంగతనాలు కేసును చేధించి నిందితులను అరెస్ట్ చేసినట్లు కాగజనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. నిందితులు త్రిదండపాణి అనిల్ కుమార్ (26) కూలీ, హనుమంతునిపేట, పెద్దపల్లి పైడిఅజయ్ (23) మెకానిక్, రాంపల్లి, పెద్దపల్లి (పరారీలో ఉన్నాడు) బాణాల లక్ష్మణ్ (42) జువెల్లరీ షాప్ 2025 మే2న రాత్రి పెద్దపల్లి నుండి కాగజ్నగర్ చేరుకుని, బోర్లకుంట, భటపల్లి, కాగజ్నగర్ టౌన్లోని మూడు హనుమాన్ దేవాలయాల్లో తాళాలు పగలగొట్టి వెండి కిరీటాలు, మకుటాలు, హారాలు, నామాలు, బంగారు పుస్తెలతాడు తదితర విలువైన వస్తువులు చోరీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం వీటిని బాణాల లక్ష్మణ్కి అమ్మి రూ.2 లక్షలు తీసుకున్నారు. నిందితుడు అనిల్ కుమార్పై వెల్గటూర్, రామగిరి, మల్యాల, ధర్మారం, వీణవంక, సుల్తానాబాద్, పోతకపల్లి, వేములవాడ, పెద్దపల్లి పోలీస్ స్టేషన్లలో మొత్తం 15 కేసులు నమోదయ్యాయి. దహెగాం, కాగజ్నగర్లోనూ కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసు ఛేదనలో భాగస్వామ్యమైన కాగజ్నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు,




ఎస్ఐ సందీప్ కుమార్, పీఎస్ఐ సర్తాజ్ పాషాను ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ రామానుజం అభినందించారు.



## ఇళ్లకు పట్టాలు ఇవ్వండి

**వాంకిడి, మే 7 (ప్రభాత సమాచారం)**
దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఇళ్లకు ఇంటి పన్ను లు ఇవ్వాలంటూ బుధవారం మండల కేంద్రం లోని లక్ష్మీనగర్ కాలనీవాసులు ఆందోళనకు దిగారు. వంద మందికిపైగా మహిళలు, పురుషులు ఎంపీడీవో కార్యాలయం వద్ద బైఠాయించారు. వారు మాట్లాడు తూ లక్ష్మీనగర్ కాలనీలో తమకు కేటాయించిన స్థలా ల్లోనే ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటున్నామని తెలి పారు. అధికారులు, పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. సీసీ రోడ్లు వేస్తున్నా ఇంటి పన్నులు ఇవ్వకపోవడానికి కారణమేం టని ప్రశ్నించారు. మండల ప్రత్యేక అధికారి రాథోడ్ బిక్కు దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్లకు సంబంధించిన పత్రాలు తీసుకురావాలని, ఆ తర్వాత చర్యలు తీసుకుంటామని ప్రత్యేకాధికారి హామీ ఇచ్చారు.

## ఇద్దరిపై కేసు నమోదు

**భీమిని, మే 7 (ప్రభాత సమాచారం)**
గొర్రెల కాపరిని బెదిరించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ బుధవారం తెలి పారు. భీమిని మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి కత్తెరయ్య బైక్‌పై భీమిని నుంచి చెన్నూరు వైపు వెళ్తుండగా బట్వాన్‌పల్లికి చెందిన జాడీసాగర్ తో పాటు మరో వ్యక్తి స్కూటీపై వచ్చి బూతులు తిట్టి చంపుతానని బెదిరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనిపేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసినట్లు ఎస్సై ఉపేందర్ రావు బుధవారం తెలిపారు. పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 26, 770 నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి



**మందమర్రి, మే 7 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మండలంలోని శ్రీపతి నగర్‌లో సెల్ టవర్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తగిలి కులకాని రాజుకు చెందిన ఆవు మృతి చెందింది. తనకు నష్టం జరిగిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన బుధవారం వేడుకున్నారు.

## ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

**బోథ్, మే 7 (ప్రభాత సమాచారం)**
ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాన అధ్యక్షుడు గోడం గణేష్ అన్నారు. గతంలో లంబాడాలకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమం లో భాగంగా తుడుం దెబ్బ నాయకులపై పెట్టిన కేసుల విషయమై బుధవారం బోథ్ కోర్టుకు హాజరైన సందర్భంగా తుడుం దెబ్బ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించిన వెనక్కి తగ్గేదే లేదని, ఎన్ని కేసులునైనా ఎదుర్కొంటామన్నారు. కోర్టుకు హాజరైన వారిలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కోడప నగేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు స్వామి, జిల్లా నాయకులు రామెల్లి భోజ్జన్న, ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న, కుర్మే రాజన్న పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**
ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ రికార్డులలో పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ భూములు, నిషేధిత జాబితాలో భూములు, సాదాబైనామాలు, హద్దుల తగాదాలు తదితర సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు ఉపయోగపడుతున్నాయని వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని, ధరణి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి దరఖాస్తుకూ రశీదు ఇవ్వాలని, సత్వర విచారణ అనంతరం తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ల నిర్వహణపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం సమీపంలోని జొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**అవగాహన సదస్సులో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



# భూభారతితో సమస్యలు పరిష్కారం




**ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)**
భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భోరజ్ మండలంలోని బాలాపూర్‌లో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. అలాగే గణేశ పూర్ శివారులోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు వేగవంతంగా నాణ్యమైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేసి వివరాలను సంబంధిత అధికా రులకు పంపి క్షేత్రస్థాయిలో పరి ష్కరించనున్నట్లు పేర్కొ న్నారు. అలాగే అర్హులై న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూ రయ్యేలా మ రోసారి జాబితాలు పరిశీలించాలన్నారు. అనంతరం గణేశ్పూర్ శివారులోని సర్వేనంబర్-1లో కాస్తు, సాదాబైనామాలో పట్టాకోసం వచ్చిన దరఖాస్తులను, స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, తహసీల్దార్ రఘునాథ్ రావ్, ఏఈ, డీటీ పాల్గొన్నారు.



## క్రీడాభివృద్ధికి పూర్తి సహకారం

**ఆసిఫాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)**
క్రీడాభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగిన 38వ జాతీయ స్థాయి సీనియర్ నెట్బాల్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కీర్తన, దీప్తితో పాటు ఎస్ఏఫ్ నేషనల్ జూనియర్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన సాయి దీక్ష, అర్చన, సంజనలను బుధవారం జిల్లా కేంద్రం లోని క్యాంప కార్యాలయంలో ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో క్రీడలకు ప్రత్యేక కోటా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, డీవైఎస్వో రమాదేవి, నాయకులు నిసార్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై స్పందించాలి

**ముథోల్, మే 7 (ప్రభాత సమాచారం)**
ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఎస్పీ డాక్టర్ జీ జానకీ షర్మిల ఆదేశించారు. బుధవారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత స్టేషన్ ఆఫీసర్లతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కుటుంబ కలహాల కేసులకు సంబంధించి పలు జంటలకు షీ టీం సిబ్బందితో కౌన్సెలింగ్ ఇప్పించారు.




# గ్రంథాలయాల్లోని సమస్యలు పరిష్కరిస్తాం



**ఆసిఫాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర గ్రంథా లయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలో బుధవారం ఎమ్మెల్సీ దండె విఠల్ ను కలిశారు. గ్రంథాలయాలు లేని మండల కేంద్రాల్లో వెంటనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కోరారు. అనంతరం రియాజ్ను శాలువాతో సత్కరించారు.

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని, కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సంవిధాన్ బచావో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ఆశయాలను నిర్వీర్యం చేసే దిశగా బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. దీనికి దీటుగా సమాధానం చెప్పేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్యగౌడ్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## దుమ్ము రేపుతున్న 'కూలీ' కౌంట్‌డౌన్ వీడియో..

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. యంగ్ హీరోలకు ఏ మాత్రం తగ్గని ఎనర్జీతో వరుస సినిమాలు చేసి అదరగొట్టేస్తున్నాడు. ప్రస్తుతం రజనీ కాంత్ లైనప్‌లో రెండు సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటి 'జైలర్ 2'. మరొకటి 'కూలి'. మాస్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న 'కూలీ' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో నాగార్జున, ఉపేంద్ర, శ్రుతి హాసన్ సహా మరెందరో కీలక నటీ నటులు భాగం అయ్యారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 14న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అదిరిపోయే అప్డేట్ అందించారు. 100 రోజుల్లో ఈ సినిమా విడుదల కానుందని గుర్తుచేస్తూ మేకర్స్ స్పెషల్ వీడియో షేర్ చేశారు. ఇప్పుడా వీడియోకు విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది. పాన్-ఇండియా లెవెల్ లో బిగ్గెస్ట్ గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న కూలీ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హృతిక్ రోషన్, ఎన్టీఆర్ వార్ 2 కూడా అదే డేట్ లాక్ చేసుకుంది. దీంతో కూలీ- వార్ 2 బాక్సాఫీస్ వద్ద పోటీ పడుతుండటం విశేషం. కాగా కూలీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమా తెలుగు డబ్బింగ్ హక్కులను దక్కించుకోవడానికి నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్‌తో ఏకంగా ఆరుగురు తెలుగు నిర్మాతలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కూలీ తెలుగు వెర్షన్ హక్కుల కోసం మేకర్స్ రూ.40 కోట్లు డిమాండ్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ డీల్ ను ఆరుగురు తెలుగు నిర్మాతలలో ఎవరు సొంతం చేసుకుంటారో త్వరలో తెలియనుంది. ఇందులో రజనీ సరసన పూజా హెగ్డే ఐటమ్ సాంగ్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలవనుంది. భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు.





## గ్రాండ్ గా కిరణ్ అబ్బవరం భార్య రహస్య సీమంతం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం- నటి రహస్య గోరక్ త్వరలో తల్లిదండ్రులు కాబోతున్న విషయం తెలిసిందే. మరో 4 నెలల్లో రహస్య పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రహస్య శ్రీమంతం వేడుకను ఘనంగా నిర్వహించారు కిరణ్ అబ్బవరం. ఇందుకు సంబంధించిన ఫొటోలను రహస్య తన ఇన్ స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. బేబీ బంప్ తో రహస్య ఫొటోలు ఎంతో బ్యూటిఫుల్ గా కనిపించాయి. ఈ ఫొటోలు చూసిన వారంతా రహస్య- కిరణ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కామెంట్లు పెడుతున్నారు.

## పవన్ కళ్యాణ్‌తో డేటింగ్ చేయాలనుంది..



టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. 'జాతి రత్నాలు' సినిమాలో లాయర్ పాత్రలో నటించి అదరగొట్టేసింది. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించగా.. అనుదీప్ దర్శకత్వం వహించాడు. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఫరియా లెవెల్ మారిపోయింది. వరుస సినిమాలను లైన్‌లో పెట్టేసింది. అఖిల్‌తో మోస్ట్ ఎలిజిబిల్ బ్యాచిలర్స్, సంతోష్ శోభన్‌తో లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్, రవితేజతో రావణాసుర, అల్లరి నరేష్‌తో ఆ ఒక్కటీ అడక్కు, ప్రభాస్ నటించిన కల్కిలో, శ్రీ సింహాతో మత్తువదలర 2 వంటి సినిమాలలో నటించి మరింత పాపులారిటీ సంపాదించుకుంది. ఇప్పుడు మరిన్ని చిత్రాలతో బిజీ బిజీగా ఉంది. ఈ నేపథ్యంలో సుమ నిర్వహిస్తున్న ఓ షోలో ఆసక్తికర వ్యాఖ్యలు పంచుకుంది. సుమతో ఆ షోలో సందడి సందడి చేసింది. అందులో తన మనసులో మాటలను బయటపెట్టింది. సుమ ప్రస్తుతం 'చాట్ షో' నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా లేటెస్ట్ ఎపిసోడ్‌కు గెస్ట్‌గా వచ్చిన ఫరియా సినిమా హీరోలపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఈ షోలో సుమ అడిగిన పలు ప్రశ్నలకు సరదాగా సమాధానాలిచ్చింది. ముందుగా సుమపై ర్యాప్ సాంగ్ పాడి అదరగొట్టేసింది. ఆ తర్వాత నవీన్ పొలిశెట్టితో స్నేహంపై మాట్లాడింది. ఇందులో భాగంగానే తనకు ఒక మంచి అవకాశం వస్తే.. ఒకప్పటి పవన్ కళ్యాణ్‌తో డేటింగ్ చేస్తానని తెలిపింది. లవ్ అయితే యంగ్ నాగార్జునతో చేస్తానంది. అదే మ్యారేజ్ అయితే ప్రభాస్‌నే చేసుకుంటానని చెప్పుకొచ్చింది. దీంతో ఫరియా వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రస్తుతం ఈ షోకి సంబంధించిన ప్రోమో ఒక్కటే రిలీజ్ అయింది. ఫుల్ ఎపిసోడ్ త్వరలో విడుదల కానుంది.



## కౌలురైతు ఆత్మహత్యాయత్నం

**నెన్నెల, మే 7 (ప్రభాత సమాచారం)**
వారం రోజుల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరిపంట వడగళ్ల వానకు దెబ్బతినడంతో పంట సాగుకు చేసిన అప్పులు ఎలాతీర్చాలో తెలియక మనస్తాపానికి గురైన నిరుపేద కౌలురైతు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గంగారాం గ్రామానికి చెందిన కదారి బక్కన్న మూడెకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేశాడు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద రూ.2 లక్షల వరకు అప్పుచేసి పెట్టుబడి పెట్టాడు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి వరిపైరు నేలకొరిగి వడ్లన్నీ నేల రాలాయి. దీంతో పంట పెట్టుబడికి చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని మనోవేదనకు గురయ్యాడు. బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పారని బాధితుని భార్య మమత ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటోంది. ఘటనపై ఎస్సై ప్రసాదన్ సంప్రదించగా ఫిర్యాదు అందలేదన్నారు.

## మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య

**నర్సాపూర్ (జి), మే 7 (ప్రభాత సమాచారం)**



మద్యం మత్తులో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సాయికిరణ్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని బూరుగుపల్లి(జి) అనుబంధ గ్రామమైన సూర్యంతండాకు చెందిన చవాన్ సాయినాథ్ (28) గతేడాది బొలెరో వాహనాన్ని ఫైనాన్స్‌లో కొనుగోలు చేశాడు. నెలనెలా కిస్తీలు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతుండేవాడు. ఆదివారం మద్యం మత్తులో ఇంట్లో పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు నిర్మల్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కొరకు నిజామాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య చవాన్ సురేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆటోను ఢీకొన్న లారీ

**జైనథ్, మే 7 (ప్రభాత సమాచారం)**



ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో పలువురికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం భోరజ్ మండలంలోని గిమ్మ గ్రామం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గిమ్మ గ్రామానికి చెందిన అద్దంకి సుభాష్ తన ఆటోలో నలుగురు ప్రయాణికులను ఎక్కించుకుని ఆస్పత్రికి వెళ్తుండగా ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్ర వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను రిమ్స్‌కు తరలించారు. జైనథ్ ఎస్సై స్వామి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. కోతకు వచ్చిన వరి పొలాలు నేలవాలాయి. ధాన్యం నేలరాలింది. ఇక కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. కోటపల్లి, మందమర్రి, నెన్నెల, చెన్నూర్ మండలాల్లో అకాల వర్షం తీవ్ర నష్టం కలిగించింది. కళ్ల ముందే కొట్టుకుపోతున్న ధాన్యం చూసి రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. ధాన్యం కుప్పల మధ్యనే నీరు నిలవడంతో ఉదయం వాటిని తొలగించి ధాన్యం ఆరబోశారు. ఈదురు గాలులకు ఇప్పటికే మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. తాజాగా కురిసిన ఈదురు గాలుల వర్షానికి ఉన్న మామిడి కాయలు కూడా నేల రాలాయి. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. హాజీపూర్ మండలంలో అకాల వర్షానికి ధాన్యం తడిసి పోయింది. మండలంలోని కర్ణమామిడి, టీకానపల్లి, పడ్డనపల్లి, సబ్బేపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం వర్షానికి తడిసిపోయింది. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి వర్షంతో నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని కోరుతున్నారు. దండేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతోపాటు, తూకం వేసిన బస్తాలు తడిశాయి.



# భక్తిశ్రద్ధలతో వాసవీమాత జయంతి

**ఆసిఫాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)**
వాసవీ కనక పరమేశ్వరి జయంతి వేడుకలను ఆలయ కమిటీ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని వాసవీ ఆలయంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శేఖర్ శర్మ, నరేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అష్టాదశ హారతులు ఇచ్చారు. వాసవి మాత జయంతిని పురస్కరించుకొని ఆలయంలో అభిషేకాలు చేపట్టారు. కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి ఉయ్యాల సేవ అనంతరం మహాన్నదానం నిర్వహించారు.





## ఎస్సైని అభినందించిన ఎస్పీ

**ముథోల్, మే 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలోని సారంగపూర్ మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ రియల్ హీరో అవార్డులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకోవడంతో బుధవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు. 100కాల్ స్పందించిన ఎస్ఐ వెంటనే అక్కడికి చేరుకొని ఆపదలో ఉన్న ఓ కుటుంబాన్ని ఆదుకోవడంతో రియల్ హీరో అవార్డు దక్కినట్టు తెలిపారు.ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



**మందమర్రి, మే 7 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పట్టణంలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో గత నెల 30న నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్‌కు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేశ్ తెలిపారు. ఎంపికైన వారిలో శివాని, ధనలక్ష్మి, ప్రవీణ్ ఉన్నారు. 9 నుంచి 11 వరకు తమిళనాడులోని ఆరని, తిరువన్నమళై పట్టణాల్లో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఎంపికై న క్రీడాకారులను బుధవారం అభినందించారు.

## తహసీల్ కార్యాలయానికి భూమిపూజ

**కుభీర్, మే 7 (ప్రభాత సమాచారం)**
కుబీర్ మండల తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ అధికారులు నాయకులతో కలిసి భూమి పూజచేశారు. అనంతరం మండలంలోని రైతు వేదికలో ఆయా గ్రామాలకు చెందిన 30 మంది లబ్దిదారుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అసౌకర్యాలతో మండల వాసులు ఇబ్బందులు పడ్డారన్నారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడం భూమి పూజ చేసుకోవడం సంతోషకరమన్నారు. పనులను ప్రారంభించి భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# ఆక్రమణ భూములపై కలెక్టర్ కొరడా

- 84 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం..
- ఆక్రమదారులపై క్రిమినల్ చర్యలు..



**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై అనేక ఫిర్యాదులు రావడంతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కొరడా ఝులిపించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ప్లాట్లను చేయడం, వ్యవసాయ పంట భూములను చేసుకొని కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకోవడంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆక్రమణలపై చర్యలకు ఉపక్రమించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా తెలిపారు. జిల్లాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని, పలు మండలాల్లో ఆక్రమణకు గురైన కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను గుర్తిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు మండలాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేసిన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న ఆక్రమణల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఈ భూములు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలంలో 35.03 ఎకరాలు (రూ.5.77 కోట్లు), భైంసా మండలంలో 18.31 ఎకరాలు (రూ.2.07 కోట్లు), నర్సాపూర్(జి) మండలంలో 16 ఎకరాలు (రూ.2.04 కోట్లు), లోకేశ్వరం మండలంలో 12.25 ఎకరాలు (రూ. 1.34 కోట్లు) మొత్తం 82 ఎకరాలు అన్యాక్రాంతం అయిన కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణదారులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వ భూముల ఆక్రమణల గుర్తింపు ప్రక్రియ పలు మండలాలోని 260 ఎకరాలలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రెవెన్యూ, అటవీ భూములు, చెరువు శిఖం భూములు, సాగునీటి ప్రాజెక్టుల కాలువలు తదితర భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగిస్తామని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

# మానవత్వం చాటుకున్న డీసీపీ భాస్కర్

**జన్నారం, మే 7 (ప్రభాత సమాచారం)**
విధి నిర్వహణలో జన్నారం వెళ్తున్న డీసీపీ భాస్కర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని ఆస్పత్రికి పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు. జన్నారం పోలీస్ స్టేషన్‌లో బైక్ దొంగల అరెస్టు విషయమై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి బుధవారం వస్తుండగా, జన్నారం సమీపంలోని జింకల పార్కు వద్ద ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు అదుపు తప్పి పడిపోయారు. వారిని ఎవరూ ఆస్పత్రికి తరలించడం లేదు. గమనించిన డీసీపీ భాస్కర్ తన వాహనం ఆపి వారి వద్దకు వెళ్లి పరిశీలించారు. దారి వెంట వచ్చే ఆటోను ఆపి తన సిబ్బందితో క్షతగాత్రులు మంచిర్యాలకు చెందిన మాచర్ల వెంకటేశ్,



మాచర్ల బాబురావును ఆటోలో ఎక్కించి వారిని ఆసుపత్రికి తరలించారు. జన్నారం పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక కానిస్టేబుల్‌ను వారి వెంట పంపించారు.



# ప్రతీ ఒక్కరికి చదువు ముఖ్యం

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)** ప్రతి ఒక్కరికి చదువు చాలా ముఖ్యమని, పూర్తి విజ్ఞానాన్ని సంపాదించుకుని జీవితంలో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు విద్య దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్షరాస్యత కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, మండల తహసిల్దార్ భోజన్న లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాత్రి తరగతుల ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. మనిషికి మాత్రమే చదవగలిగే, రాయగలిగే, తెలుసుకునే జ్ఞానం ఉంటుందని అన్నారు. కాసిపేట మండలంలో ప్రారంభించిన ఈ కార్యక్రమం మరిన్ని ప్రాంతాలలో చేసేందుకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యతో పాటు వృత్తి శిక్షణలో నైపుణ్యత పొందాలని అన్నారు. మండలంలోని గ్రామపంచాయతీలకు 2 కుట్టు మిషన్ల చొప్పున అందించడం జరిగిందని తెలిపారు. కుటీర



పరిశ్రమలను ప్రోత్సహిస్తూ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అటవీ భూములు, పోడు భూములలో వెదురు సాగుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలోని విద్యార్థులకు వేసవిలో వేసవి ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు జిల్లాలోని 50 పాఠశాలలలో వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. జీవితంలో మార్పు రావాలంటే చదువుకోవాలని, మార్పుతో పాటు సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. చదవడానికి రాత్రి తరగతులలో వయోజనులు విద్యపై చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయమని, మరింత మందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మండలాన్ని 100 శాతం అక్షరాస్యత మండలంలో తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సప్తర్అలీ, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





### రైతులను పట్టించుకోని

# రాష్ట్ర ప్రభుత్వం

## బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**సిర్పూర్, మే 7 (ప్రభాత సమాచారం)** సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ రైతులను నట్టేటముంచిందని, రైతులను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని సొండ్గాంలో వర్షంతో దెబ్బతిన్న పంటలను బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు బోనస్, దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పంటలు నష్టపోయిన వారికి ఎకరానికి రూ.40 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్నదాతలు పరిహారం అడుగుతారని ముందే నన్ను కోసినా రూపాయి లేదని సీఎం అంటున్నారని విమర్శించారు. ఆయన వెంట నాయకులు బండు పటేల్, రాజు, నవీన్, కార్తీక్, దిలీప్, రింకూ తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూమ్ జాబితా నుండి

# అనర్హులను తొలగించాలి

**రామకృష్ణాపూర్, మే 7 (ప్రభాత సమాచారం)** రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల ఎంపికపై ప్రజల్లో ఉన్న అభ్యంతరాలను స్వీకరణకు బుధవారం చివరిరోజు కావడంతో పలువురు పుర కమిషనర్ రాజుకు అభ్యంతరాలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల జాబితాల్లో చేర్చిన అనర్హుల పేర్లను తొలగించాలంటూ పలువురు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు రామిడి ఉమాదేవి, జీలకర మహేష్ లు పుర కమిషనర్ కు అభ్యంతరపరిచారు. గతంలో విడుదల చెందిన జాబితాలో తమ వార్డుకు చెందిన నిరుపేదల పేర్లు జాబితాల్లో ఉండగా, ప్రస్తుతం విడుదల చేసిన జాబితాల్లో వారి పేర్లను కొందరు కాంగ్రెస్ నాయకులు తొలగించి అనర్హులైన వారి పేర్లను చేర్చారని వారు ఆవేదన వ్యక్తం



చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే దీనిపై స్పందించి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల జాబితా ఎంపికపై ప్రజల నుండి ఉన్న అభ్యంతరాలు రావడంతో గడువును మరో రెండు రోజులు పొగిస్తున్నట్లు పుర కమిషనర్ రాజు తెలిపారు.

# 'సీఆర్టీల సమస్యలపై మంత్రి సానుకూలం'

**ఆసిఫాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)** సీఆర్టీల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని టీడబ్ల్యూ సీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్ తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రిని జనవరి 3న కలిసి సమస్యలు ప్రస్తావించగా, బుధవారం గిరిజన సంక్షేమశాఖ సెక్రెటరీ శరద్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారని పేర్కొన్నారు. సీఆర్టీలు చనిపోతే తక్షణమే సహాయం కింద రూ.30 వేలు, 10 నెలల జీతానికి బదులుగా 12 నెలల జీతం, ఏటా ఆటోమెటిక్ రెన్యూవల్, గ్రీన్ చానల్ ద్వారా ప్రతినెలా వేతనాలు చెల్లించేలా చర్య లు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారని తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజేష్ పాల్గొన్నారు.





# సార్వత్రిక సమ్మె పోస్టర్ విడుదల

**బెల్లంపల్లి, మే 7 (ప్రభాత సమాచారం)** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20న దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మె పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులు కాలరాస్తున్నారన్నారు. ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**ఆసిఫాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)** రాష్ట్రస్థాయి 24 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని నెట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అలీబిన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో బుధవారం జిల్లాస్థాయి నెట్‌బాల్ బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోటీల్లో 60 మంది క్రీడాకారులు హాజరు కాగా, ఉత్తమ ప్రతిభ చూపిన 12 మంది బాలికలు, 12 బాలురు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని వెల్లడించారు. కార్యక్రమంలో నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.



# మాజీ మంత్రికి మతిభ్రమించింది : ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ పత్తి కొనుగోలులో అక్రమాలు జరిగాయని ఆ అక్రమాలలో ఎమ్మెల్యే హస్తం ఉందని విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి జోగు రామన్న మాటల్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, ఆయన మతి భ్రమించి మాట్లాడుతున్నారనీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండల వేడికి జరిగిపోయిన జోగురామన్న ఏది జరిగితే.. ఎవరికి సంబంధం ఉంటుందో కూడా కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడనీ ఎద్దేవా చేశారు. ఆదిలాబాద్ లో కొన్ని జిన్నింగ్ మిల్లులు ఎక్కువ పత్తి కొనుగోలు చేశా రని ఆరోపణలు వస్తున్నా యని... కల్టివేషన్ చేయని వారికి కూడా కల్టివేషన్ చేసినట్లు వ్యవసాయ శాఖ పత్రాలు జారిచేసిందని ఆరోపణలు చేసేముందు జోగురామన్న ఆదిలాబాద్‌లో ఆయన మంత్రిగా ఉన్నప్పుడు జరిగినటువంటి అనేకమైనటువంటి కుంభకో ణాలు తెలుసుకోవాలన్నారు. ఆరోజు మంత్రిగా ఉన్నప్పుడు పేపర్లలో, టీవీలలో వార్తలు వచ్చాయన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు కల్ప కుంభకోణం, హరితహారం కుంభకోణం, బీసీ కార్పొరేషన్ లో రుణాలకు, మీకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పాత్ర ఉందనీ ఆరోపించారు. నాడు.. నేడు రైతుల కోసం ఆందోళన చేసి వారికి అండగా నిలిచింది



నేనునని గుర్తు చేశారు.. జోగు రామన్న మాట్లాడేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని హితవు పలికారు. జోగు రామన్న నాకు సంబంధం లేనటువంటి వ్యవహారాలలో నామీద బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి సూచించారు. లేనిపక్షంలో భవిషత్‌లో ప్రజలే మరోసారి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో నాయకులు ఆదినాథ్, ఆకుల ప్రవీణ్, జోగు రవి, దినేష్ మోటోలియ, రాజేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### భీమన్న ఆలయాలకు డీడీఎన్

# స్కీమ్ వర్తింపజేయాలి

**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)** ధూప దీప నైవేద్య పథకానికి సంబంధించి నాయక్ పోడ్‌ల ఆరాధ్య దైవం భీమన్న ఆలయాలను వర్తింపజేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులుభూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవార ఆయన మాట్లాడుతూ నోటిఫికేషన్‌లో గిరిజనుల ఆలయాలకు అని ఇస్తున్నప్పటికీ గిరిజన తెగకు చెందిన భీమన్న ఆలయాలకు వర్తింపచేయలేదన్నారు. భీమన్న ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకాన్ని అమలు చేయాలన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)**
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు త్వరగా తరలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం పెంచికల్‌పేట్ మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అమ్మ కానికి ధాన్యం తీసుకువచ్చినప్పుడు క్రమ పద్ధతిలో టోకెన్లు జారీ చేయాలన్నారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్య లు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు వినోద్ స్వామి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసిల్దార్ వెంకటేశ్వర్, ఐకేపీ సిబ్బంది, గ్రామ సమాఖ్య సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలి....**
తాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కాగజ్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని 28 గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హుల పేర్లు మాత్రమే జాబితాలో ఉండాలని, అనర్హుల పేర్లు ఉన్నట్లయితే సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.




## తలసేమియాపై అవగాహన ఉండాలి

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
తలసేమియా వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా డిప్యూటీ వైద్యాధికారి సుధాకర్ నాయక్‌అన్నారు. ఈ నెల 8న ప్రపంచ తలసేమియా నివారణ దినం సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నస్పూర్ పీహెచ్సీలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులను అరికట్టడానికి ప్రభుత్వం హెచ్బీఏ 2 రక్త పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పెళ్లికి ముందు ఈ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతీ నెల నాలుగో గురువారం సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు, తలసేమియా సికిల్ సెల్ ట్రాన్స్ మిషన్ సెంటర్ ఇన్చార్జ్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ఆందోళన



**పెంబి, మే 7 (ప్రభాత సమాచారం)**
పెంబి మండలం గుమ్మెన కోలంగూడ గ్రామ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు 50 ఏళ్లుగా 100 కుటుంబాలవార మంతా ఈ ప్రాంతంలో నివసిస్తున్నామని పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి తాగడానికి నీళ్లు దొరికే పరిస్థితి లేదని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని కోరారు. సీసీ రోడ్లు, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ భూములకు లావుని పట్టా, అటవీ హక్కులు కలిగి ఉన్నా ఫారెస్ట్ అధికారులు గ్రామాభివృద్ధికి అడ్డుపడుతూ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు.

# ఉద్యోగ పట్ల వ్యతిరేక వైఖరిని వీడాలి




**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**
సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ వ్యతిరేక వైఖరి వీడాలని భారతీయ పెన్షనర్ల ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఎంసీ లింగన్న కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయలు, పెన్షనర్లపై వ్య తిరేక ధోరణితో సీఎం వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. గతంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యలను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు ఇంటిముఖం పట్టాయని గుర్తు చేశారు. సంఘాలతో సత్వరమే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకుంటే తదుపరి పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ హన్మంత్రెడ్డి, యూనిట్ అధ్యక్షుడు పీ విలాస్, జిల్లా ఆర్థిక కార్యదర్శి లోలం గంగన్న, యూనిట్ కార్యదరి జనార్దన్, విశ్రాంత ఉద్యోగుల జిల్లా కార్యవర్గం, యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## భూసమస్యల పరిష్కారానికి భూభారతి

**భీమారం, మే 7 (ప్రభాత సమాచారం)**
రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. భీమారం మండలం మద్దికల్, ఆరెపల్లిలో బుధవారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మద్దికల్ సదస్సులో మాట్లాడుతూ రైతులు ఇన్నాళ్లు పడుతున్న కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకవచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉంటే రైతులకు పట్టాదార్ హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. 20వ తేదీ వరకు కార్యచరణ ప్రకారంగా జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు, తహసీల్దార్లు సదానందం, కృష్ణ, రైతులు పాల్గొన్నారు. మద్దికల్ రెవెన్యూ శివారులోని మా భూములను వేరే వ్యక్తులు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని 20 మంది రైతులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. తాము ఆభూముల్లో అనేక సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నామని తెలిపారు. న్యాయం చేయాలని కోరారు.

## విజ్ఞానం పెంచుకునేందుకే సైన్స్ క్యాంప్

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
వేసవి సెలవుల్లో విజ్ఞానం పెంచుకోవడానికి బావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి విజ్ఞాన శిబిరం విద్యార్థులకు దోహదపడిందని డీఈవో యాదయ్య అన్నారు. జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మర్ సైన్స్ క్యాంప్ బుధవారం ముగిసింది. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ గతనెల 25న ప్రారంభమైన శిబిరం 13 రోజులు విద్యార్థులకు ప్రయోగాత్మక నైపుణ్యాలు పెంపొందిస్తూ అనేక అంశాలు నేర్పించినట్లు తెలిపారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులు, వాటి పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఆటోమెటిక్ వాటర్ సిస్టం, ఫైర్ కంట్రోల్ సిస్టమ్, యాంటీ సూసైడ్ ఫాన్, బ్యాంకింగ్ సెక్యూరిటీ సిస్టమ్స్ అనేక పరికరాలను విద్యార్థులు అధికారులకు వివరించారు. ప్రతీరోజు కార్యక్రమాల్లో భాగంగా వృథాగా పడివేసే వస్తువులతో స్కూల్ బ్యాండ్, స్ట్రాప్ బెలూన్లతో బెలూన్బజాకా, అనుదైర్య తరంగాల నమూనాలు, కంటికి కనిపించని ధ్వని మార్పులను కనిపించేలా ప్రయోగాలు, మానవ శరీరంలోని అంతర్భాగాల పనితీరులను తెలియజేసే ప్రయోగాలను విద్యార్థులకు వివరించారు.

# ఉపాధి హామీలో పండ్ల తోటలు

**మంచిర్యాల, మే 7 (ప్రభాత సమాచారం)**
కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవనాల పెంపకం చేపట్టేలా ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 400 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి నిర్ణయించింది. జిల్లాలో 16మండలాలు ఉండగా.. మండలానికి 25ఎకరాల చొప్పున పండ్ల మొక్కలు పెంచేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఏప్రిల్ నుంచే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వానాకాలం, యాసంగి పంటలు ముగిసినందున ఎవరైనా ఆసక్తి కలిగిన చిన్న, సన్నకారు రైతులు ముందుకు వస్తే ప్రోత్సాహం అందించనున్నారు. ఉద్యానవన పంటల సాగులో భాగంగా మామిడి, బత్తాయి, నారింజ, జామ, సీతాఫలం, యాపిల్, కొబ్బరి, దానిమ్మ, మునగ, చింత, ఆయిల్పాం వంటివి రైతులు తమ భూముల పరిస్థితికి అనుగుణంగా ఎంపిక చేసుకోవచ్చు. ఏదైనా ఒకే రకం సాగు చేసుకోవాల్సి ఉండగా.. అందుకు నిర్ణీత ధరలు చెల్లిస్తారు. రైతులు తమకు నచ్చిన నర్సరీల్లో ఎంపిక చేసుకోవచ్చు లేని పక్షంలో ప్రభుత్వం ఎంపిక చేసిన నర్సరీల నుంచి తీసుకోవచ్చు. స్వయంగా కొనుగోలు చేస్తే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తారు. ముందస్తుగా బిందు సేద్యానికి దరఖాస్తు చేసుకుంటే 90శాతం సబ్సిడీపై పరికరాలు అందజేస్తారు.

**ధ్రువీకరణ పత్రాలు..**
చిన్న, సన్నకారు రైతులు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉండి పట్టాదారు పాస్పుస్తకం జిరాక్స్ ఇవ్వాలి. వ్యవసాయ పొలాల వద్ద నీటి వసతి కలిగి ఉండాలి. ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి ఉద్యానవనాలు మంజూరు చేస్తారు. మొక్కలకు నిధులతోపాటు గుంతలు తీయడం, మొక్కలు నాటడం వంటి పనులు ఉపాధి హామీ పథకం కిందనే చేపడుతారు.

**రైతులు దరఖాస్తు చేసుకోవాలి : కిషన్, డీఆర్డీవో, మంచిర్యాల**
ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి. ఉద్యావన పంటలతో రైతులు మంచి లాభాలు పొందవచ్చు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 400 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి లక్ష్యం ఉంది. రైతులు ముందుకు రావాలి.






ఆదిలాబాద్ ప్రతినిధి, మే 7 (ప్రభాత సమాచారం)

**ప్రపంచమంతా నిద్రపోతోంది. భారత యుద్ధ విమానాలు గర్జించాయి. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. సరిగ్గా పహల్గాం దాడి జరిగిన పక్షం రోజులకు మంగళవారం అర్ధరాత్రి భారత్ ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగనతలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. కేవలం అరగంటలోనే భారత్ సైనికులు తమకు అప్పగించిన కార్యాన్ని ముగించారు. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే ఉంటారని తెలుస్తోంది. చిమ్మచీకట్లో పెళపెళమంటూ శత్రుభూమిలో భారత్ నిప్పులు కురిపించిందని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు గర్వంతో ఉప్పొంగిపోయారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు.**

## సనాతన హిందూ ఉత్సవ సమితి సంబరాలు

ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)

పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట మెరుపు దాడిని హర్షిస్తూ జిల్లా కేంద్రంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక వినాయక్‌చౌక్‌లో టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి, సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ మాటాడుతూ.. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రపంచ దేశాలు భారతదేశానికి మద్దతు పలుకుతున్నాయన్నారు. సమితి బాధ్యులు రవీందర్, రేణుకుంట రవీందర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకర దాస్, మాజీ సైనికులు పాల్గొన్నారు.



## నిర్మల్‌లో బీజేపీ నేతల సంబరాలు...

నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)

పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంతో బుధవారం నిర్మల్‌లో బీజేపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట 'భారత్ జై హింద్' అంటూ నినాదాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఉగ్రవాదుల ఊచకోతను నిరసిస్తూ భారత సైన్యం ఉగ్రవాదులపై దాడి చేయడం పట్ల భారతదేశం మొత్తం హర్షిస్తుందన్నారు. దాడిలో భారత్ సైన్యం ప్రతీకారం తీసుకోవడం హర్షనీయం అని భారత సైన్యానికి, నరేంద్ర మోడీకి అందరం అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జీ, మాజీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసిన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలుమంగ, కమల్ నయన్,దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిశాల అర్జున్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రజనీ వైద్య,పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, మాజీ పట్టణ అధ్యక్షులు సాధం అరవింద్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి, అదేపు సుధాకర్, నాయకులు



శ్రీరామోజు నరేష్, రాజు, భరత్, భూపతి రెడ్డి, అయ్యన్న గారి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## త్రివర్ణ పతాకాలతో ఊరూరా ర్యాలీలు

పచ్చని పహల్గాంలో 26మంది అమాయకుల నెత్తురు చవిచూసిన పాకిస్తాన్ ఉగ్రమూకలకు మంగళవారం కాళరాత్రిని చూపింది మన సైన్యం. 'ఆపరేషన్ సిందూర్' పేరిట ఉగ్రవాదుల పీచమణిచేందుకు చేపట్టిన సైనికచర్యపై యావత్ జిల్లా హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తోంది. మన యుద్ధ విమానాలు శత్రుదేశంలో బాంబులమోత మోగించాయన్న వార్త తెలిసిన మరుక్షణం నుంచే ప్రతిఒక్కరూ తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు. జిల్లా కేంద్రంతో పాటు పలుచోట్ల బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుతూ త్రివర్ణ పతాకాలతో ర్యాలీలు నిర్వహించారు. ఒకవేళ పాకిస్థాన్‌తో పూర్తిస్థాయిలో యుద్ధమే చేయాల్సి వస్తే.. సేవలందించేందుకు ఇప్పటికీ సిద్ధంగా ఉన్నామని మాజీ సైనికులు చెబుతుండటం విశేషం. 'ఆపరేషన్ సిందూర్'తో జిల్లాలో ఎటుచూసినా దేశభక్తి భావన ఉప్పొంగుతోంది. ప్రతిఒక్కరూ 'సైన్యానికి సెల్యూట్' అంటూ వాట్సాప్ స్టేటస్ పెట్టుకుంటున్నారు.



## త్రివర్ణ పతాకాలతో ఊరూరా ర్యాలీలు...

చెన్నూర్, మే 7 (ప్రభాత సమాచారం)

జమ్ముకాశ్మీర్‌లోని పహెల్గాంలో గత నెల 22న జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా చెన్నూరు పట్టణంలో బుధవారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది. ఐక్యవేదిక సంఘాల ఆధ్వర్యంలో పట్ట ణ బంద్‌కు పిలుపునివ్వగా అన్ని వ్యాపార వాణిజ్యసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించి సాంఘీభావం తెలిపారు. పార్టీల కతీతంగా అన్ని పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, ప్రజలు అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ పట్టణ పుర వీధుల గుం డా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి నివాళులర్పించి మౌనం పాటించారు. ఉగ్రవాదుల చర్యలను ఖండిం చారు. ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు తెలుపుతూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల నాయ కులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సాహసోపేత ఆపరేషన్‌పై ఎగతాళి సరికాదు..

### ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఫైర్



ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)

ఆపరేషన్ సింధూర్‌ను ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే పాయల శంకర్? తీవ్రంగా ఖండించారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పు బట్టేవిధంగా ఆమె వ్యవహరించడం దుర్మార్గం ఇది ముమ్మాటికి దేశద్రోహం అవుతుందన్నారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తుంటే, అర్బన్ నక్సలైట్లు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడుతున్నారు. రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాలి. తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి. లేకుంటే, భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్టే అవుతుందన్నారు. భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా పాకిస్తాన్ గడ్డ మీద ఉన్న ఉగ్ర స్థావరాలని ధ్వంసం చేసేందుకు ఆపరేషన్ సింధూర్ చేపడితే, భారత సైనికుల శౌర్య పరాక్రమాలను తక్కువ చేసి ఎగతాళి చేస్తూ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం ఖండించారు. విద్యాబుద్ధులు చెప్పాల్సిన స్థానంలో ఉన్న ఒక ప్రొఫెసర్, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా కీలక బాధ్యతల్లో ఉన్న వ్యక్తి నుంచి ఇలాంటి కామెంట్లు రావడం ఎంతమాత్రం క్షమార్హం కాదన్నారు. దీనికి దేశద్రోహ చర్యగా భావించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెను తక్షణమే సస్పెండ్ చేయాలి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వం నుంచి వెంటనే తొలగించాలి. అవసరమైతే ఆమెను అరెస్టు చేయించి రేవంత్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. ప్రధాని మోడీపై, బిజెపిపై వ్యతిరేకతతో, రాజకీయ ప్రయోజనాల కోసం దేశద్రోహ చర్యలకు పాల్పడే ఇలాంటి అర్బన్ నక్సలైట్లను చేరదీస్తోన్న కాంగ్రెస్ తమ వైఖరిపై పునరాలోచించాలని సూచించారు.

## భారత్‌కు హానీ తలపెట్టాలని చూస్తే వదిలేది లేదు..

### బీజేఎల్పీ నేత ఏలేటి మండిపాటు

నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)

ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టి పాకిస్తాన్‌లోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను హతమార్చిన భారత సైన్యానికి బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అభినందనలు తెలిపారు.పాకిస్తాన్



ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం పట్ల దేశప్రజలంతా గర్వపడుతున్నారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసేలా చర్యలు తీసుకోవాలంటూ సైన్యానికి ఆదేశించడం ద్వారా భారత ప్రధాని మోడీ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ప్రపంచానికే దిక్సూచిగా నిలువనుంది. భారతీయులకు హాని తలపెట్టాలని చూసే దుష్ట శక్తులను కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని, వాటి అంతు చూస్తుందని ఆపరేషన్ సింధూర్ ద్వారా నిరూపించింది. ఆత్మగౌరవ భారత్ ను, దుర్భేధ్య భారత్ ను తన సమర్ధ నాయకత్వం ద్వారా ఆవిష్కరిస్తున్న ప్రధాని మోడీ, భారత సైన్యానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు దిగిన భారత సైన్యానికి, ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న కేంద్రానికి అండగా దేశప్రజలంతా నిలబడాల్సిన సమయం ఇదే అన్నారు.





# భావే మహిన ఆదివాసీలకు పవిత్రమైనది





**ఉట్నూర్, మే 7 (ప్రభాత సమాచారం)**

ఆదివాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో భావే మహి న (మాసం)ను నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆ చారమని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నా రు. ఉట్నూర్ మండలంలోని కల్లూరు గూడ గ్రామంలో భావే మహిన (మాసం) సందర్భంగా ఆష్టెకర్ ఆత్రం వారి పూజ కార్యక్ర మం లో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదివాసి సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆదివాసీలకు పుస్ మహిన

## ఆదివాసీ దుస్తుల్లో ఆకట్టుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

(పుష్య మాసం), భావే మహిన (మాసం) చాలా పవిత్ర మైనవని తెలిపారు. ఇతరుల కంటే భిన్నంగా ఆది వాసుల సంస్కృతి సంప్రదాయాలు ఉంటాయని, ప్రకృ తినే దైవంగా భావించి పూజలు నిర్వహించడం తరత రాలుగా వస్తున్న ఆచార మన్నారు. ప్రతి ఒక్కరు సంస్కృతి-సంప్రదాయాలను కాపాడుతూనే, భావితరా లకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద ని పేర్కొన్నారు. ఆష్టెకర్ ఆత్రం పరివార్ పాల్గొన్నారు.



# అభివృద్ధికి సహకరించండి

**నిర్మల్, మే 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా పర్యాటక అభివృద్ధికి సహకరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ సయ్యద్ అర్జుమాంద్ అలీ బుధవారం తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డిని కోరారు. జిల్లా కేంద్రంలో రమేశ్ రెడ్డిని అలీ మర్యాదపూర్వకంగా కలిశారు. నిర్మల్ పట్టణంలోని బంగల్పేట చెరువు, వినాయకసాగర్, సోన్ మండలం పాకపట్ల క్రొకోడైల్ పార్క్, శ్యామ ఘడ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇందుకు సాను కూలంగా స్పందించిన రమేశ్రెడ్డి జూన్లో సంబంధిత అధికారులను పంపిం చి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు అలీ తెలిపారు.



# ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలి

- రైతులు చిరు ధాన్యాలు సాగు చేయాలి
- సంస్కృతి - సంప్రదాయాలను కాపాడుకోవాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




**ఉట్నూర్, మే 7 (ప్రభాత సమాచారం)**

సమాజ హితం కోసం నిరంతరం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అప్పుడే సమాజంలో మార్పులు సంభవి స్తాయని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధ వారం ఉట్నూర్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో అర్పీజీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మారుమూల ఆది వాసీ గ్రామంలో శుద్ధనిటి ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. పూర్వీకులు పం డించిన చిరుధాన్యాలను, పంటలను పండించాలన్నా రు. సేంద్రీయ ఎరువులనే వాడా లన్నారు. సంస్కృతి సంప్రదా యాలను కాపాడుతూనే భావిత రాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నా రు. రసాయనాల వాడకాన్ని త గ్గించి, సేంద్రియ వ్యవసాయం దృష్టి సారించాలన్నారు. సమాజ హితం కోసం పాటు పడాలన్నారు. యువతి, యువకులు ఉన్నత చదువులు చదువుకుని గొప్ప స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చదువునే ఆయుధంగా చేసుకొని, ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు,ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు అబ్దుల్ ఖయ్యూం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బా ల్, ఆర్పీజీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో కొత్తగా ఎన్‌సీసీ

# బెటాలియన్‌ను ఏర్పాటు చేస్తాం

**ఆదిలాబాద్, మే 7 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి జిల్లాలో ఎన్సీసీని మరింత విస్తృత పరిచేందుకు త్వరలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కొత్తగా బెటాలియన్‌ను ఏర్పాటు చేస్తామని, అం దుకు కేంద్రం నుంచి అనుమతి లభించిందని నిజామాబాద్ గ్రూప్ క మాండర్ సునీల్ అబ్రహం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 32వ బెటాలియన్ ఎన్‌సీసీ కార్యాలయాన్ని ఆయన సందర్శించగా, క్యాడెట్లు ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం క్యాడెట్లు నిర్వహించిన కవాతును అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కమాండింగ్ అధికారి వికాస్ శర్మ, ఎన్సీసీ అధికారులు అశోక్ పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు



- పార్టీకి అందరూ సమానమే
- ప్రతి పదవీకి ఐదు అప్లికేషన్లు స్వీకరణ
- పదవుల కోసం కాదు..పనిలో పోటీ పడాలి
- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందన్

**ఇచ్చోడ, మే 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురా వాలనే ఉద్దేశంతో గ్రామ, మండల, బ్లాక్, పట్టణ, జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి, పార్టీ జెం డాను మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాల్లో టీపీసీసీ ప్రధాన కార్య దర్శి చిట్లసత్యనారాయణతో కలిసి ఆయన ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హం దన్ మాట్లాడుతూ.. పార్టీ విషయంలో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాదని పార్టీకి అందరూ సమానమేని, ఎవరి మనసులో ఏదైనా కల్మషముంటే వెంటనే దాన్ని తొలగించుకోవాలన్నారు. పార్టీలో ఉంటూ పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులు దరఖాస్తు చేసుకోవ చ్చన్నారు. ప్రతీ పదవికి ఐదు చొప్పున అప్లికేషన్లు స్వీక రించి అధిష్టానానికి పరిశీలనకు పంపుతామన్నారు. అనంతరం అధిష్టానం నిర్ణయం మేరకు పదవుల ఎం పిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. నాయకులు పదవులు కోసం కాకుం డా పనిలో పోటీ పడాలని, అప్పుడు మంచి కార్యకర్తగా గుర్తింపు వస్తుందన్నారు. పార్టీ ఆదేశాను సారం పని చేయాలని పార్టీ సిద్ధాం తాలకు భిన్నంగా కార్యకర్తల ప్రవర్తన ఉంటే క్రమ శిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, డీసీసీ బీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపు రావు, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ ఇంచార్జీలు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు నర్సింగ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.